Namaste Telangana March23, 2012, Warangal Edition
(Telugu News Magazine)

వరంగల్ నమస్తే తెలంగాణ శుక్రవారం 23 మార్చి 2012

# అలరించిన తోలు బొమ్మలాట




'నన్ను చదివించండి' అనే తోలుబొమ్మల ప్రదర్శన

తొర్రూరు, టీ న్యూస్: బలవంతంగా అమ్మాయిల చదువులు మాన్పించి వారికి బాల్య వివాహాలు చేసే తల్లిదండ్రుల్లో మార్పు తీసుకువచ్చే విధంగా, బాలికల చదువులపై అవగాహన పెంచేందుకు స్టెపార్క్ ఆధ్వర్యంలో తోలు బొమ్మలాట (పప్పెట్ షో) నిర్వహించారు. గురువారం వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో తొర్రూరులో నిర్వహించిన పదవ తరగతి పరీక్షల అధ్యయన శిబిరం ముగింపు సమావేశం సందర్భంగా నిర్వహించిన ఈ షో అందరినీ ఆకట్టుకుంది. 'నన్ను చదివించండి' అనే ప్రదర్శనలో 8వ తరగతి చదువుతున్న అమ్మాయి.. తరగతిలో ఫస్ట్ క్లాస్ మార్కులు సాధిస్తూ జీవితంలో కలెక్టర్ కావాలన్న ఆశయంతో బాగా చదువుకుంటుంది. అమ్మానాన్నలు పేదరికం కారణంగా త్వరలో పెళ్లి చేసి తమ బాధ్యతను దించుకోవాలని ప్రయత్నిస్తుంటారు. ఈ కథాంశంతో నిర్వహించిన ప్రదర్శనలోని పలు పాత్రలు బాలికల చదువు సమాజానికి ఎంత అవసరం అన్న సందేశాన్ని ఇస్తూ ఆద్యంతం ఆకట్టుకున్నాయి. స్ఫూర్తి థియేటర్ ఆధ్వర్యంలో అజంపురా ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థులు సంస్థ ప్రధాన కార్యదర్శి పద్మిని నేతృత్వంలో ఈ తోలు బొమ్మలాట నిర్వహించారు.